# BOARD OF SECONDARY EDUCATION (AP)
## SUMMATIVE ASSESSMENT – II
## TENTH CLASS TELUGU MODEL PAPER
## PAPER - II

**సమయం: 2 గం.45 ని.** **పార్టు – A & B** **గరిష్ఠ మార్కులు: 40**

**సూచనలు: i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటలు జవాబులు రాయడానికి సమయం కేటాయించారు.

**ii)** పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

**iii)** పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో జవాబులు రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

**సమయం: 2 గంటలు** **పార్టు – A** **మార్కులు: 30**

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**1. కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి.** **4 × 1 = 4**

అ) అమ్మా! నీ రక్షణ భారం శ్రీరాముడు నాకప్పగించాడు. నిన్ను ఇలా ఒంటరిగా వదిలి వెళ్లలేను.

ఆ) నా తండ్రే నాకు గురువు. పాలకుడు, హితుడు, ఆయన ఆదేశించాలే కానీ విషాన్ని తాగడానికైనా, సముద్రంలో దూకడానికైనా సిద్ధమే.

ఇ) "లక్ష్మణా నీవు మరణించి ఉంటే నా విజయానికి అర్థమే లేదు. అప్పుడు సీతతో గానీ నా ప్రాణాలతో కానీ ఏం ప్రయోజనం" అన్నాడు రాముడు.

ఈ) "చూశాను సీతమ్మను" అని హనుమంతుడు చెప్పాడు.

**కింది పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

ఎప్పుడు తప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సర్పంబు పడగ నీడను
కప్పవసించిన విధంబు గదరా సుమతీ!

ప్రశ్నలు:

**2.** ఎవరిని సేవించరాదు?

**3.** ఎప్పుడూ తప్పులు వెదికే వారి స్వభావాన్ని కవి దేనితో పోల్చాడు?

**4.** పై పద్యంలోని మకుటమేది?

**5.** కప్పకు కష్టాన్ని కలిగించే అంశమేది?

**కింది పేరా చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

సమాజంలో మతం అంతర్భాగం. ఇది సమాజ శ్రేయస్సు కోసం ఏర్పడింది. మన సమాజంలో ఎన్నో మతాలున్నాయి. ఏ మతమైనా అందరికీ ప్రయోజనాన్ని చేకూర్చే సిద్ధాంతాలనే కలిగి ఉంటుంది. ఇతరుల మతం కంటే తమ మతం గొప్పదని చెప్పుకునేవారు అవివేకులు. వారు తమ స్వార్థానికే ఇతర మతాలను దూషించడానికి ప్రయత్నిస్తారు. సర్వ మతాలను సమానంగా భావించి, మంచిని స్వీకరించేవారే ఉత్తములు.

ప్రశ్నలు:

**6.** మతం ఎందుకు ఏర్పడింది?

**7.** ప్రతి మతంలో ఉన్న ప్రధాన సిద్ధాంతమేమిటి?

**8.** అవివేకులు ఎవరు?

**9.** ఉత్తములు ఎవరు?

**కింది సంభాషణను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

సంభాషణ:

**దాసు:** అయ్యా నమస్కారం. కూర్చోండి, తమరిదేవూరు?

**రామ:** నేను, నా పేరు, మా ఊరు అంతా ఒకటే. రామగిరి

**దాసు:** చాలా బాగుంది.

**రామ:** కరీంనగర్ దగ్గర వేములవాడ వెళ్లే దారిలో మధ్య కొండలున్నవి. అదే రామగిరి. అదే నేను.

**దాసు:** చచ్చామే. మీరు ఒక పర్వతం అన్నమాట. మనిషి ఎట్లా అయ్యారు?

**రామ:** అదేమిటండి. చదువుకున్నవారు మీరూ అలాగే అంటారు! కాళిదాసు కుమారసంభవంలో మొదటి శ్లోకంలో ఏమన్నాడు. "దేవతాత్మ అయిన హిమగిరి ఉత్తర దిక్కునందున్నాడు" అన్నాడు. ఆయనకు కూతుర్లు, భార్య ఉన్నారు. ఇహ ఎందుకు మనిషి కాడు. అలాగే నేనున్నూ.

**దాసు:** మేఘసందేశంలో తమరిని గురించి ఉంది. మీ ప్రాంతాల్లోనే యక్షుడు నివసించాడట. 'ఆయన జనక తనయా స్నానపుణ్యోదకాలు కలవాడు' అని కూడా అన్నాడు. ఆ యక్షుడు ఎంత పుణ్యాత్ముడో కదా!

**రామ:** ఆ యక్షుడేం పుణ్యాత్ముడు కాడు. అప్పులు ఎగగొట్టేవాడు. కుబేరుడు వాడిని శపించాడు కూడా! నా దగ్గర ఏడాది ఉన్నాడు. పన్నెండు లక్షలు అప్పిచ్చాను. ఇంతమటుకు పైసా చెల్లించలేదు.

ప్రశ్నలు:

**10.** రామగిరి గురించిన ప్రస్తావన ఏ గ్రంథంలో ఉంది?

**11.** కుబేరుడి శాపాన్ని పొందినదెవరు?

**12.** యక్షుడి స్వభావాన్ని రామగిరి ఏమని చెప్పాడు?

**13.** పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ సృజనాత్మకత (18 మార్కులు)

**కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.** $2 \times 2 = 4$

**14.** హనుమంతుడి పాత్ర స్వభావాన్ని విశ్లేషించండి.

**15.** "అన్నా అనవసరంగా కోపించడం మంచిది కాదు. అది ధర్మానికి ఆటంకమవుతుంది. సుఖాలను దూరం చేస్తుంది". అని విభీషణుడు పలికిన మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**కింది ప్రశ్నల్లో ఒక దానికి సమాధానం రాయండి.** $1 \times 4 = 4$

**16.** శ్రీరాముడు పితృవాక్య పాలకుడై వనవాసానికి వెళ్లిన విధమెట్టిది?

**(లేదా)**

శ్రీరామాయణంలో సీతాపహరణం జరిగిన విధానాన్ని వివరించండి.

**కింది ప్రశ్నల్లో ఒక్కొక్క దానికి సమాధానం రాయండి.** **2 × 5 = 10**

**17.** తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేస్తూ సోదరికి లేఖ రాయండి.

**(లేదా)**

పరిసరాలు – స్వచ్ఛత ఆవశ్యకతపై ప్రశ్నావళిని తయారు చేయండి.

**18.** 'మన భారతదేశం మహోన్నతం' అనే అంశంపై వ్యాసాన్ని రాయండి.

**(లేదా)**

'స్త్రీల రక్షణ – సమాజ బాధ్యత' అనే సందేశాన్ని ఇస్తూ కరపత్రాన్ని రూపొందించండి.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – A | మార్కులు: 10

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)** **(10 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి, వాటికెదురుగా ఇచ్చిన కుండలీకరణల్లో ఆ సమాధానాన్ని తెలిపే అంకెను రాయండి.** $20 \times \frac{1}{2} = 10$

**1.** చూడాకర్ణుడను పరివ్రాజకుడు గలడు ( )

(ఆధునిక భాషా వాక్యాన్ని గుర్తించండి)

1) చూడాకర్ణుడను పరివాౖజకుడు కలడు.
2) చూడాకర్ణుడను సన్యాసి గలడు.
3) చూడాకర్ణుడను సన్యాసి కలడు.
4) చూడాకర్ణుడనే సన్యాసి ఉన్నాడు.

**2.** ఇవ్వీటి మీద నాగ్రహము దగునె? ( )

(ఆధునిక భాషా వాక్యాన్ని గుర్తించండి)

1) ఇవ్వీటి మీద ఆగ్రహము తగునె?
2) ఇవ్వీటిపై ఆగ్రహం తగునా?
3) ఈ నగరం మీద ఆగ్రహం మంచిదా?
4) ఈ నగరంపై కోపగించుట మంచిదా?

**3.** శ్రీరాముడు తండ్రికి పాదాభివందనం చేశాడు.

(కర్మణి వాక్యాన్ని గుర్తించండి). ( )

1) తండ్రికి శ్రీరాముడు పాదాభివందనాన్ని చేశాడు
2) శ్రీరామునిచే తండ్రికి పాదాభివందనం చేయబడింది
3) శ్రీరాముని వల్ల తండ్రికి పాదాభివందనం చేయబడింది
4) శ్రీరాముని తండ్రికి పాదాభివందనం చేయబడింది.

**4.** ఋష్యశృంగునిచే పుత్రకామేష్టి యాగం ప్రారంభించబడింది? ( )

(కర్తరి వాక్యాన్ని గుర్తించండి)

1) పుత్రకామేష్టియాగం ఋష్యశృంగుడు ప్రారంభించాడు.
2) ఋష్యశృంగుడు పుత్రకామేష్టి యాగం ప్రారంభించాడు.
3) ఋష్యశృంగుడు పుత్రకామేష్టి యాగాన్ని ప్రారంభించాడు.
4) ఋష్యశృంగుడే పుత్రకామేష్టి యాగాన్ని ప్రారంభించాడు.

**5.** "నా పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితం" అని ధనగోపాల్ చెప్పారు. ( )

(పరోక్ష కథనాన్ని గుర్తించండి)

1) నా పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితమని ధనగోపాల్ చెప్పారు.
2) "తన పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితం" అని ధనగోపాల్ చెప్పారు.
3) తన పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితమని ధనగోపాల్ చెప్పారు.
4) తన పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితమేనని ధనగోపాల్ చెప్పారు.

**6.** వారు ఆ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని ఎంచుకున్నారని చెప్పారు. ( )

(ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి)

1) "వారు ఆ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని ఎంచుకున్నారు" అని చెప్పారు.

2) వారు ఈ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని ఎంచుకున్నామని చెప్పారు.

3) "మేము ఆ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని ఎంచుకున్నాము" అని చెప్పారు

4) "మేము ఈ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని ఎంచుకున్నాము" అని చెప్పారు.

**7.** శేషధన్వి ఆటలు ఆడతాడు... (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

1) శేషధన్వి ఆటలు ఆడలేదు

2) శేషధన్వి ఆటలు ఆడటం లేదు

3) శేషధన్వి ఆటలు ఆడడు

4) శేషధన్వి ఆటలు ఆడడేమో!

**8.** పల్లెలు బాగుంటే దేశం బాగుంటుంది. ( )

(సంశ్లిష్ట వాక్యంలో ఉపయుక్తమైన అర్థాన్ని గుర్తించండి)

1) క్త్వార్థకం 2) చేదర్థకం 3) శత్రర్థకం 4) ఆనంతర్యార్థకం

**9.** తెలుగు భాషా దినోత్సవం జరిగింది. కానీ ప్రభుత్వ వాగ్దానాలు అమలు కాలేదు. ( )

(వాక్య భేదాన్ని గుర్తించండి)

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం

3) సంయుక్త వాక్యం 4) నిషేధార్థక వాక్యం

**10.** కశ్మీరులో ఉగ్రమూకల దాడులకు అడ్డుకట్టపడింది. ( )

(సామాన్య వాక్య భేదాన్ని గుర్తించండి)

1) విధ్యర్థక వాక్యం 2) ప్రేరణార్థక వాక్యం

3) ఆత్మార్థక వాక్యం 4) నిశ్చయార్థక వాక్యం

**11.** "పని చేయవద్దని చెప్పే వాక్యం" ( )

1) నిషేధార్థక వాక్యం 2) అనుమత్యర్థక వాక్యం

3) వ్యతిరేకార్థక వాక్యం 4) సంభావనార్థక వాక్యం

**12.** జాతీయ గీతాన్ని – జాతీయ జెండాను ప్రతి ఒక్కరూ గౌరవించాలి. ( )

(సామాన్య వాక్యభేదాన్ని గుర్తించండి)

1) ఆత్మార్థక వాక్యం 2) ప్రేరణార్థక వాక్యం

3) నిశ్చయార్థక వాక్యం 4) విధ్యర్థక వాక్యం

**13.** దేశం కోసం ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను అర్పించారు. ( )

(సామాన్య వాక్య భేదాన్ని గుర్తించండి)

1) ఆశీరర్థక వాక్యం 2) ఆత్మార్థక వాక్యం

3) ఆశ్చర్యార్థక వాక్యం 4) ప్రేరణార్థక వాక్యం

**14.** భారతదేశం ప్రపంచంలోనే గురుస్థానాన్ని పొందగలదు. ( )

(సామాన్య వాక్య భేదాన్ని గుర్తించండి)

1) సంభావనార్థక వాక్యం 2) సామర్థ్యార్థక వాక్యం

3) సందేహార్థక వాక్యం 4) అనుమత్యర్థక వాక్యం

**కింది జాతీయాలను వివరించండి.**

**15.** అడుగున పడిపోవు

**16.** గుండెలు బరువెక్కడం

**17.** మంత్రాలకు చింతకాయలు రాలడం

**కింది జాతీయాలను సొంత వాక్యాల్లో రాయండి.**

**18.** స్వస్తి వాచకం

**19.** కొడిగట్టిన దీపాలు

**20.** పొద్దస్తమానం

**పార్టు – B సమాధానాలు**

1-4; 2-4; 3-2; 4-3; 5-3; 6-4; 7-3; 8-2; 9-3; 10-4; 11-1; 12-2; 13-4; 14-2.

www.eenadupratibha.net
www.eenadupratibha.net